## క్లుప్తంగా

### వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలి



ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ, అధికారులు

కూడేరు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని ఎంపీడీఓ కుళ్లాయి స్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగ దివ్య, హెచ్ఎం శ్రీదేవి, పీఈటీ అక్కులప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సాగునీటి సంఘాల ఎన్నికలపై శిక్షణ



మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

బొమ్మనహాళ్: స్థానిక వెలుగు కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ అంశంపై పీఓలు, ఏపీఓలు, సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు మాట్లాడుతూ మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈనెల 5న నోటిఫికేషన్ విడుదలవుతుందని, 8న ఎన్నికలు జరుగుతాయన్నారు. మండలంలో ఏడు డిస్ట్రిబ్యూటరీ సంఘాలు, శ్రీధర ఘట్ట చెరువు సంఘం ఉన్నాయన్నారు. ఏడు సంఘాల్లో 10,190 మంది పురుషులు , 4,041 మంది మహిళలు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. ఎంఈఓ మల్లికార్జున, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, హెచ్చెల్సీ అధికారులు వెంకటరమణ, వెంకటరెడ్డి, ముత్యాలప్ప పాల్గొన్నారు.

### విలువైన స్థలాల అన్యాక్రాంతంపై నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ: పట్టణంలో విలువైన పంచాయతీ, రెవెన్యూ స్థలాలను కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. సీపీఎం నాయకులు మధు, రంగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం బైపాస్ వద్ద రాములమ్మ ఆలయం వద్ద రెవెన్యూ స్థలాన్ని ఆక్రమించుకొని, నిర్మాణాలు చేపట్టారని అన్నారు. తహసీల్దార్ మహబూబ్‌బాషాకు వినతి పత్రం అందించారు.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయండి



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ రాజేంద్ర

విడపనకల్లు: సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు మెడికల్ ఆఫీసర్ రాజేంద్ర సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆశా వర్కర్లు కూడా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చిన్న కంబయ్య, కేసీ మునెమ్మ, నూర్ మహ్మద్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి త్రోబాల్ పోటీకి ఎంపిక



చెర్లోపల్లి పాఠశాలలో విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శెట్టూరు: ఇటీవల చిత్తూరు జిల్లా పూతలపట్టులో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలో చెర్లోపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని కరిష్మా పాల్గొని, జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. ఈమెను మంగళవారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం శిరీష, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు.

### నేడు తలారి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య నియోజకవర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 1 గంటకు పావగడలో కురాకుల పల్లి సర్పంచు చంద్రశేఖర్ యాదవ్ స్వగృహంలో నిర్వహించనున్న శుభకార్యానికి హాజరవుతారన్నారు.

# అంతర పంట..ఆదాయానికి బాట

- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి
- స్వల్ప కాలంలోనే చేతికొస్తున్న పంట
- అన్నదాతకు ఆర్థిక భరోసా

ఉరవకొండ: వాణిజ్య పంటల్లో అంతర పంటలుగా వివిధ రకాల కూరగాయలు, పూల సాగు చేసి రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. వాణిజ్య పంటలకు దీర్ఘకాలంగా పెట్టుబడులు పెట్టాల్సి ఉండటంతో రైతులు అదనపు ఆదాయమే మార్గంగా అంతర పంటల సాగుచేస్తున్నారు. మార్కెట్‌లో ఫలసాయం అందే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోవడం, గిట్టుబాటు ధర లభించకపోవడంతో ప్రత్యామ్నాయంగా అంతర పంటలు ఆర్థికంగా ఆదుకుంటున్నాయి.

ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో అత్యంతంగా 61,600 వేల ఎకరాల్లో అంతర పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా కళ్యాణదుర్గంలో 30వేల ఎకరాలు, ఉరవకొండ నియోజకవర్గంలో 15,400 ఎకరాలు, రాయదుర్గంలో 16,200 సాగు చేస్తున్నారు.

ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో అత్యధికంగా వాణిజ్య పంటలైన అరటి, కంది, కొబ్బరి, జామ వంటి పంటల్లో బెండ, మిరప, ఆకుకూరలు, పూలసాగును అంతర పంటలుగా వేస్తున్నారు. వాణిజ్య పంటలు వేసిన నాటి నుంచి ఫలసాయం అందడానికి 9 నెలల నుంచి 11 నెలల సమయం పట్టడంతో రైతులు అప్పటి వరకు ఏదో విధంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఈ ఏడాది అరటి, జామ, కంద పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొబ్బరికి గిట్టుబాటు ధర ఉన్న దిగుబడి లేకపోవడం వల్ల ఆదాయం అంతంత మాత్రంగానే వచ్చింది. దీంతో రైతులు అంతర పంటల సాగు చేసి నష్టాల నుంచి గట్టెక్కడానికి ప్రయత్నిస్తున్నారు.



కోనాపురం వద్ద అంతర పంటగా సాగు చేసిన కూరగాయలు



కళ్యాణదుర్గం సమీపంలో చీనీ తోటలో అంతరపంటగా వేసిన మొక్కజొన్న

### అంతర పంటలతో అధిక లాభాలు..

వాణిజ్య పంటలకు ఏడాది పొడవునా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంతర పంటలకు తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయం పొందొచ్చు. కలుపు సమస్య కూడా ఉండదు. ఎరువులు, పురుగుల మందల ధరలు చుక్కలనండటంతో ఒక పంటకు సాగు చేసే లాభాలు ఆర్జించే రోజులు కనుమరుగు య్యాయని రైతులు చెప్తున్నారు. వేసిన పంట బాగా వచ్చినా, అధిక దిగుబడి వచ్చినా ఆ సమయంలో మార్కెట్లో గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోవాల్సి వస్తుంది. అందుకే అంతర పంటల సాగుతో 45 రోజుల్లో ఫలసాయం పొంది లాభాలు ఆర్జించొచ్చని రైతులు అభిప్రాయ పడుతున్నారు.



బెళుగుప్ప మండలం రమణేపల్లి వద్ద చీనీ తోటలో అంతర పంటగా వేసిన టమాట

### తెగుళ్లనూ తరిమేయొచ్చు



అంతర పంటలతో భూములకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. పంటల్లో వచ్చే తెగుళ్ల వ్యాప్తి తక్కువగా ఉంటుంది. పూలసాగుతో అక్కడకు వచ్చే మేలు చేసే మిత్ర పురుగులు క్రిమికీటకాలను ఆహారంగా తీసుకుంటాయి. దీంతో తెగులు సోకదు. కలుపు నివారణ సాధ్యమవుతుంది. పెట్టుబడి తక్కువగా ఉంటుంది. పంట మార్పిడి వల్ల భూమికి ఎలాంటి నష్టం వాటిల్లదు. – శుభకర్, వ్యవసాయ అధికారి, ఉరవకొండ

### ఆదాయం వస్తోంది



3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశారు. ఇందులో అంతర పంటగా బెండకాయ, వంకాయ పంట సాగు చేస్తున్నా. పంట ఆశాజనకంగా వస్తోంది. అంతర పంటల సాగుకు తక్కువ పెట్టుబడి కావడంతో పాటు మంచి దిగుబడులు, లాభాలు ఆర్జిస్తున్నాం. – లక్ష్మన్న, రైతు, ఉరవకొండ

### తెగుళ్ల బాధ తప్పింది..



ఐదెకరాల్లో చీనీ పంట సాగు చేసి అందులో అంతర పంటగా వేరుశనగ వేశా. చీనీ పంట కాతకు సిద్ధమయ్యే వరకు వేరుశనగ పంట చేతికంది మార్కెట్లో విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నాను. పంటకు ఎక్కడా కూడా తెగుళ్లు ఆశించడం లేదు. – అనిల్‌కుమార్, రమణేపల్లి గ్రామం, బెళుగుప్ప మండలం

## రైతు సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- హార్టికల్చర్ కమిషనరేట్ డీడీ సజ్జనాయక్

కూడేరు: రైతు స్వశక్తి సంఘాలే నేరుగా రైతులు పండించిన వేరుశనగ కాయలను కొనుగోలు చేసి లాభాలు గడించి ఆర్థికంగా బలోపేతం కావాలని హార్టికల్చర్ కమిషనరేట్ డీడీ సజ్జనాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల స్వశక్తి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాన్ని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మతో కలిసి డీడీ సందర్శించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో 11 ఎకరాల్లో బ్రీడర్ సీడ్ టీసీజీఎస్–1694 రకం విత్తనాలు ఇచ్చి సాగు చేయించిన వేరుశనగ పంటను పరిశీలించారు. దిగుబడిపై ఆరా తీశా రు. రైతు సంఘం ద్వారా వేరుశనగ కాయలు కొనుగోలు చేయడానికి నూనె ఉప ఉత్పత్తులు తయారీకి ప్రభుత్వం నుంచి సహకారమందేలా చూడాలని సంఘంలోని రైతులు అధికారులను కోరారు. టెక్నికల్ ఏఓ రాకేష్ నాయక్, కార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నిర్మలా రెడ్డి, ఏఓ విజయ కుమార్, ఏఈఓ శైలజ, రైతు సంఘం అధ్యక్షుడు బొజ్జన్న పాల్గొన్నారు.



బ్రీడర్ సీడ్ దిగుబడిని పరిశీలిస్తున్న డీడీ సజ్జనాయక్, డీఏఓ ఉమామహేశ్వరమ్మ

## నేమకల్లును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

బొమ్మనహాళ్: నేమకల్లు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కళ్యాణదుర్గం డీఎల్‌డీఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీడీ ఆయేషా, ఎంపీడీఓ దాస్ నాయక్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఇటీవల సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో నేమకల్లును మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంపై సమావేశం నిర్వహించారు. నేమకల్లు గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి పనుల చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో 112 పక్కా ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులను గుర్తించాలన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరయే ఉపాధి పనులను గుర్తించాలన్నారు. సూర్య ఘర్ సోలార్‌పై ప్రజలకు అవగాహన కల్పించి, మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ దాస్, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, అసిస్టెంట్ ఏపీడీ దేవరాజ్, పంచాయతీ రాజ్ జేఈ జగదీష్, ఏపీఓ భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌డీఓ నాగేశ్వరరావు

## వందశాతం పన్ను వసూలుపై శ్రద్ధ చూపండి

- వీసీలో మున్సిపల్ ఆర్డీ విశ్వనాథ్

రాయదుర్గంటౌన్: వంద శాతం వివిధ రకాల పన్ను వసూలు చేయడంలో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు శ్రద్ధ చూపాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్లు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు వసూలు చేయాలన్నారు. కొత్త పన్నులపై ప్రత్యేక టీములతో సర్వే చేయించి ఆదాయ పెంపునకు కృషి చేయాలన్నారు. పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఆర్వో కొండన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, ఆర్‌ఐ సత్యనారాయణ, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



కమిషనర్, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న ఆర్‌డీ విశ్వనాథ్

## సర్వే సమాచారాన్ని పక్కాగా సేకరించండి

- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వజ్యోతి

రాయదుర్గంటౌన్: జిల్లాలో జరుగుతున్న ఎస్‌హెచ్‌జీ ప్రొఫైల్ సర్వేను సీఆర్‌పీలు పక్కాగా చేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వజ్యోతి ఆదేశించారు. పట్టణంలో మంగళవారం జరుగుతున్న ఎస్‌హెచ్‌జీ ప్రొఫైల్ సర్వేను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో 11,650 పట్టణ ఎస్‌హెచ్‌జీలు ఉండగా, ఇప్పటి దాకా 70 శాతం ప్రొఫైల్ సర్వే పూర్తయ్యిందన్నారు. మరోవారంరోజుల్లో వంద శాతం ఎస్‌హెచ్‌జీ సర్వే చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. సర్వే ముఖ్య ఉద్దేశం బ్యాంకు లింకేజీతో వివిధ రకాల వ్యాపారాలతో ఆర్థికంగా బలోపేతం చేయడమే అన్నారు. కార్యక్రమంలో ఐబీ భవాని, మెప్మా టీపీవో సుబ్బరాయుడు, టీఎంసీ నారాయణరెడ్డి, పట్టణ సమైక్య అధ్యక్షురాలు పార్వతి, ఆర్‌పీ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ గ్రూపులు ఆర్థికంగా బలపడాలి..: దివ్యాంగ గ్రూపులు కూడా జీవనోపాధులు పొంది ఆర్థికంగా బలపడాలని మెప్మా పీడీ విశ్వజ్యోతి తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. మెప్మా పీడీ మాట్లాడుతూ దివ్యాంగు గ్రూపుల సభ్యులు సమైక్యలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తామన్నారు.



రాయదుర్గంలో ఎస్‌హెచ్‌జీ ప్రొఫైల్ సర్వేను పరిశీలిస్తున్న మెప్మా పీడీ విశ్వజ్యోతి

### గోనబావిలో వివక్ష తగదు

శెట్టూరు: గుమ్మగట్ట మండలం గోనబావిలో టీడీపీ నేతకు చెందిన ఒక హోటల్‌లో దళితులపై వివక్ష చూపడం సరికాదని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. హోటల్‌లో టిఫెన్ కోసం డబ్బు తీసుకున్నప్పుడు వివక్ష ఎందుకు చూపాలని అన్నారు. వివక్ష చూపిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలుకా గౌరవ అధ్యక్షుడు రామన్న, మండల అధ్యక్షుడు తిప్పేస్వామి, నాయకులు మహేష్ , దుర్గేష్, బాబు, నాగభూషణ, కుళ్లాయి పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి సుభాన్



ములకలేడులో బహుమతులు అందిస్తున్న జీసీడీఓ వాణిదేవి



టీసర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసిన దివ్యాంగులు

కళ్యాణదుర్గం: దివ్యాంగులు ప్రభుత్వాలు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చెందాలని జూనియర్ సివిల్ జడ్జి సుభాన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దేవేంద్ర, మల్లికార్జున, తిప్పేస్వామి, తిమ్మప్ప చౌదరి, పరిపూర్ణవతి, టి.రామాంజనేయులు, రవికుమార్, రమేష్, మంజునాథ్ పాల్గొన్నారు.

**ఘనంగా దివ్యాంగుల దినోత్సవ ర్యాలీ**

ఉరవకొండ: ఉరవకొండ భవిత కేంద్రం ఆధ్వర్యంలో దివ్యాంగ దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేశారు. మంగళవారం స్థానిక క్లాక్‌టవర్ నుంచి ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఎంఈఓ–1 ఈశ్వరప్ప, ఎంఈఓ–2 రమాదేవి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎర్రిస్వామి, పుష్పావతి, శారద పాల్గొన్నారు.

**నిత్యావసర సరుకుల పంపిణీ**

కూడేరు: మండల కేంద్రంలో చైతన్య విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్నారు. ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీస్ నుంచి బస్టాండ్ వరకు దివ్యాంగులు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీస్‌లో దివ్యాంగులకు ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కుళ్లాయి స్వామి మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆర్డీటీ ప్రతినిధులు , మండల సమాఖ్య ప్రతినిధులు, ఏపీఓ తులసీ ప్రసాద్ పాల్గొన్నారు.

**దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి**

రాయదుర్గంటౌన్: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖాధికారి నాగమణి తెలిపారు. మంగళవారం స్థానిక అజాద్ ఉర్దూ స్కూల్‌లోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు ప్రసాద్, శశిధర్, ఆదిలక్ష్మీ, ఉర్దూ స్కూల్ హెచ్ఎం యాసిర్, సీఆర్‌పీలు అశోక్, రుద్ర, శివప్రసాద్, మంజునాథ్, శ్రీనివాసులు, ఎంఆర్‌సీ సిబ్బంది ఉదయ్‌కుమార్, రామంజనేయులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 కృష్ణానాయక్, హెచ్ఎం యశోద, ఐఈఆర్‌పీలు అరుణ, సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం రూరల్:** దివ్యాంగుల చట్టాలను అమలు చేయాలని ఆర్డీటీ ఎస్టీఎల్ ఎల్లమ్మ తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీటీ కార్యాలయం నుంచి టీ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం టీ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు నారాయణస్వామి, మల్లాపురం దొణస్వామి, వెంకటేశులు పాల్గొన్నారు.

**శెట్టూరు:** అభివృద్ధికి అవయవలోపం అడ్డుకాదని జీసీడీఓ వాణిదేవి, ఎంఈఓ శ్రీధర్ అన్నారు. మంగళవారం ములకలేడు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నారా నరసింహులు, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీరామూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సకలాంగులకు దీటుగా రాణించాలి**

కూడేరు: దివ్యాంగులు సకలాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. మంగళవారం కూడేరు హైస్కూల్‌లోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, ఐఈఆర్టీలు మస్తానయ్య, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, దివ్యాంగ చిన్నారులు పాల్గొన్నారు.

### దళితులపై వివక్ష చూపరాదు

గుమ్మఘట్ట: దళితులపై వివక్ష చూపరాదని తహసీల్దార్ శ్రీనివాసులు, రూరల్ సీఐ వెంకటరమణ అన్నారు. మండలంలోని గోనబావి గ్రామంలో దళితులను హోటల్‌లోకి రానీయకుండా అడ్డుపడిన విషయంపై సాక్షిలో 'దళితులు మా హోటల్లోకి రావొద్దు ' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్ సీరియస్ అయ్యారు. దీంతో గ్రామానికి చేరుకున్న తహసీల్దార్, రూరల్ సీఐ..కులవివక్షపై గ్రామస్తులకు అవగాహన కల్పించా రు. వివక్ష చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఇన్‌చార్జ్ చెలిమప్ప, బీఎస్పీ అధ్యక్షులు మద్దానప్ప, నాయకులు దొణతిమ్మప్ప, వెంకటేశ్, బానేపల్లి మద్దానప్ప, గంగాధర్ కోరారు. ఎస్‌ఐ ఈశ్వరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెండింగ్ కేసులు త్వరితగతిన ఛేదించాలి**

గుమ్మఘట్ట: పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. కర్ణాటక సరిహద్దున ఉన్న గ్రామాల్లో నిఘా ఉంచాలని, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని, ఇసుక, మట్టి తరలిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు.

**ఆటలపోటీలతో మానసికోల్లాసం**

కుందుర్పి: ఆటలపోటీలతో విద్యార్థుల్లో మానసికోల్లాసం వస్తుందని ఎంఈఓ తిప్పేస్వామి తెలి పారు. మంగళవారం ఆయన కదరంపల్లిలో ఆటల పోటీలను పరిశీలించారు. వారం రోజులుగా కదరంపల్లి, మహంతపురం, కెంచంపల్లి, వడ్డేపాళ్యం ప్రాథమిక పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నారు. హెచ్ఎంలు శివలింగప్ప, మంజునాథ్, జగదీష్, వేమారెడ్డి , ఉపాధ్యాయుడు సతీష్ పాల్గొన్నారు.

**పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి**

బొమ్మనహాళ్: రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సీపీఐ బొమ్మనహాళ్ ఇన్‌చార్జ్ కొ్రటేష్, ఏపీ రైతు సంఘం నాయకులు నరసింహులు, తిప్పేస్వామి, రామాంజినేయులు, వసికెరప్ప పాల్గొన్నారు.

### గుర్తింపు కార్డులు ఇవ్వాలి



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి

విడపనకల్లు: జిల్లాలోని కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కురుబ రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి బోయ వెంకటేశులు, హంపయ్యరెడ్డి, రాముడు తదితర రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కౌలు రైతు సంఘం నాయకులు విలేకరులతో మా ట్లాడారు. ప్రభుత్వం కౌలు రైతుల కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

### ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గంటౌన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్సుల్లో మూడు నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఎంబీఏ, ఎంకాం చేసిన అభ్యర్థులు కోర్సు చేయడానికి అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 11లోపు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం సెల్: 9182920381లో సంప్రదించాలన్నారు.

### వరి రైతులను ఆదుకోవాలి

బొమ్మనహాళ్: తుఫాన్ కారణంగా వరి పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో వర్షానికి నేలకొరిగిన వరి పొలాలను సీపీఐ నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా రూ. 2 వేలు మాత్రమే ఉందని, కనీసం మద్దతు ధర రూ. 3 వేలు ప్రకటించాలన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతుల వద్దనే బీమా పేరుతో ఎకరానికి రూ. 630 కట్టించుకోవడం దారుణమన్నారు. ప్రతి ఎకరాలకు ప్రభుత్వమే బీమా చెల్లించి ప్రతి ఒక్క రైతుకు రూ. 40 వేల నుంచి రూ. 50 వేలు పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఇన్‌చార్జ్ కొ్రటేష్, ఏపీ రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు నరసింహులు, తిప్పేస్వామి, రైతులు యన్నప్ప, బసవరాజు, లింగారెడ్డి పాల్గొన్నారు.

### మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుదాం

- డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్



ఉరవకొండలో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వాస్పత్రిని అన్ని హంగులతో మోడల్ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వాస్పత్రిని డీసీహెచ్ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీహెచ్ఎస్ మాట్లాడారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను వేర్వేరుగా ఉండేలా మ్యాప్‌ను తయారు చేస్తామన్నారు. త్వరలోనే ఆసుపత్రి హెచ్‌డీఎస్ కమిటీ సమావేశం జరిగేలా చూస్తామన్నారు. ఆసుపత్రి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. శస్త్ర చికిత్సలు జరిగేలా అన్ని విభాగాలకు ప్రత్యేక నిపుణుల కొరత లేకుండా చూస్తామన్నారు. అనంతరం 108 సిబ్బందికి కేటాయించిన గదులను ఖాళీ చేయాలని ఆదేశించారు. ఏపీ ఎంఐడీసీ ఈఈ శ్రీనివాసులనాయుడు, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటస్వామి చౌదరిలు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**చేతికొచ్చిన పంట నీటిపాలు**

బొమ్మనహాళ్: మండలంలో తుఫాను కారణంగా వరి పంట నేలకూలింది. జిల్లా వ్యాప్తంగా 21,540 హెక్టార్లలో వరి సాగు చేయగా, అత్యధికంగా కణేకల్లు మండలంలో 5,052 హెక్టార్లు, బొమ్మనహాళ్ మండలంలో 4,519 , డి.హీరేహాళ్ 2,040 హెక్టార్లలో సాగయినట్లు వ్యవసాయాధికారులు చెప్తున్నారు. మండలంలో ఇప్పటికే 30 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. వేలాది ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. కొన్ని చోట్ల పంట తడిసి ముద్దవుతోంది. మరికొందరు నూర్పిడి చేస్తున్నారు. పంట తడవకుండా టార్పాలిన్లు కప్పుతున్నారు.

**ఉత్సవ పల్లకీపై ఆంజనేయుడి ఊరేగింపు**

కళ్యాణదుర్గం: మండలం బోరంపల్లిలో మంగళవారం సాయంత్రం ఆంజనేయస్వామి ఉత్సవ పల్లకీపై ఊరేగారు. ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామిని అలంకరించి, పూజలు చేశారు. అనంతరం ఆంజనేయ మాలధారులు ఉత్సవ పల్లకీలో స్వామిని గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు.

**ఘనంగా కుందుర్పిమ్మ జాతర**



బోరంపల్లిలో స్వామి వారిని ఊరేగిస్తున్న దృశ్యం

కుందుర్పి: బండమీదపల్లిలో గ్రామ దేవత కుందుర్పమ్మ జాతర మంగళవారం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి గ్రామ శాంతి నిర్వహించారు. అమ్మవారిని వెండి పల్లకీలో ఊరేగించారు. కుందుర్పి,తమ్మయ్యదొడ్డి తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.